## సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచాలి



**కోవూరు, జూన్24 ప్రభాతవార్త :** వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు వారి వారి కేంద్రాల పరిధిలో ప్రజలకు సీజనల్‌లో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ప్రతి గ్రామంలో ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిబద్ధతో పాటించడమే కాకుండా ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను పారదర్శకంగా నిర్వహించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి పి. నాగరాజు, సూపర్‌వైజర్లు ఇలియాజ్, కృష్ణమ్మ, ఉన్నారు.

## టాటా ఏసీ వాహనం సీజ్



**కోవూరు, జూన్24 ప్రభాతవార్త :** కోవూరు మండలం జమ్మిపాలెం గ్రామంలో ఆదివారం అర్ధ రాత్రి ప్రైవేట్ ఉద్యోగి సుధీర్‌కుమార్‌ను ఢీకొన్న సంఘటనలో టాటా ఏసీ వాహనాన్ని మంగళవారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ వాహనంలో జమ్మిపాలెం ప్రాంతంలోని ప్రభుత్వ కాలనీల్లో సబ్ మెర్సిబుల్ మోటార్లను దొంగతనం చేసుకుని ఈ వాహనంలో తరలిస్తుండగా ఆ ప్రాంతంలో గుర్తించిన ప్రజలు వాహనాన్ని తరుముకున్నారు. ఈ నేపథ్యంలో ఈ వాహనం అతి వేగంగా వస్తూ సుధీర్‌కుమార్‌ను డీకొంది. ఈ సంఘటనలోనే సుధీర్‌కుమార్ తీవ్రగాయాల పాలై అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రతి రోజూ ఈ వాహనం ప్రభుత్వ కాలనీల్లోకి వెళ్లి అక్కడ ఉన్న మోటార్లను, రైతులకు సంబంధించిన మోటార్లను తస్కరిస్తూ ఉండే ముఠా అని, ఇటువంటి ముఠాపై కోవూరు పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తే గతంలో పోయిన అనేక మోటార్లు వెలుగులోకి వ్చే అవకాశం ఉంది. ఈ దిశగా కోవూరు పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికే ఈ వాహనానికి సంబంధించిన పలువురు పరారీలో ఉన్నట్లు సమాచారం.

## రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, జూన్24 ప్రభాతవార్త :** పొదుపు గ్రూపులు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను క్రమం తప్పకుండా చెల్లించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏపీఎం సుబ్బరాజు అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఈసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పొదుపు గ్రూపులు, అందులో ఉన్న సభ్యులను జియో ట్యాగింగ్ చేస్తున్న దృష్ట్యా వారు ఎక్కడైతే పొదుపు సమావేశాలు ఏర్పాటు చేసుకుంటారో ఆ ప్రాంతాలను మాత్రమే జియో ట్యాగింగ్ చేసుకుంటారన్నారు. అదేవిధంగా తీసుకున్న రుణాలను స్వయంఉపాధి రంగాలపై పెట్టుకుని ఆర్థికాభివృద్ధిని పెంపొందించుకోవాలని ఈసందర్భంగా ఆయన సూచించారు. ప్రస్తుతం ఇచ్చే పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాజశేఖర్, రాము, శోభ, ఉన్నారు.

## ఆరుతడి పంటలపై తగ్గుతున్న ఆసక్తి



**నెల్లూరు అగ్రికల్చర్, జూన్ 24, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు ముఖ్యంగా వరి పంటపైనే ఆధారపడి, ఆ దిశగా ముందుకెళ్తున్నారు. ఎడగారులో కొంత మేర వరి పండించినా, ఇతర ఆరుతడి పంటల పైన కూడా, రైతులు మక్కువ చూపాల్సిన అవసరం ఉంది. జిల్లాలో కూరగాయాల సాగు విస్తీర్ణం తగ్గుతున్న నేపథ్యంలో వ్యాపారస్తులు ఇతర జిల్లాల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతులు చేసుకోవడం పరిపాటే. ఈ విధమైన పరిస్థితుల్లో దిగుమతులు చేసుకోకపోతే అన్ని రకాల కూరగాయలు మార్కెట్లో కనిపించవు. నెల్లూరు జిల్లాకు కూరగాయాలు, ముఖ్యంగా మైదుకూరు నుంచి తమిళనాడు నుంచి వ్యాపారస్తులు దిగుమతి చేసుకుంటుంటారు. అయితే ఈ జిల్లాలో పండించిన కొన్ని రకాల కూరగాయాలు దిగుమతి చేసుకున్నా, జిల్లాలో పండించే వంకాయ, కాకర, సొర, బీర, దోస, ఆకుకూరలు లాంటి ఆరుతడి పంటలు ఆశించిన స్థాయిలో దిగుబడి ఉండడం లేదు. ఇలాంటి పరిస్థితులు తలెత్తినప్పుడు కూరగాయాల ధరలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఈ పరిస్థితులను ఖరీఫ్ సీజన్లో వరి పండించే రైతులు అర్థం చేసుకోని ఆరుతడి పంటల పైన కూడా మక్కువ పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కూరగాయల ధరల నియంత్రణ రైతులు పండించే ఉత్పత్తుల పైన కూడా ఆధారపడి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో కూరగాయాల సాగు విస్తీర్ణం పెరగాల్సి ఉంది.

## జగన్మోహన్ రెడ్డి చేసింది తప్పు : వైయస్ షర్మిల



**నెల్లూరు రూరల్, జూన్ 24, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా పర్యటనలో వైఎస్ షర్మిల విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు సమాధానంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవర్తించిన తీరు సరైంది కాదని అన్నారు. ఆయన చేసిన పని ముమ్మాటికి తప్పన్నారు. ఇటీవల వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో కార్యకర్త కారు కింద పడి మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. కానీ దాన్ని ఒప్పుకోకుండా జగన్మోహన్ రెడ్డి మరో పెద్ద తప్పు చేస్తున్నారన్నారు. జరిగిన తప్పు ఒప్పుకొని వారి కుటుంబానికి భరోసా కల్పించకుండా ఆ ఘటన ఫేక్ అనడం చాలా దురదృష్టకరమని ఆమె అన్నారు. ఈమధ్య జగన్మోహన్ రెడ్డి ఏ యాత్ర చేపట్టిన బల పదర్శన చూపెట్టడానికి అన్నట్టుందన్నారు. ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి ఏనాడు ప్రజల వద్దకు వచ్చిందే లేదని అధికారుల్లో ఉన్న నాలుగు ప్రజలను మోసం చేసి ఓటమి తరువాత ఇప్పుడు ప్రజల మధ్యలోకి వస్తున్నారన్నారు. కేవలం జగన్మోహన్ రెడ్డి ఉనికి కాపాడుకునేందుకే ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రజలు జగన్మోహన్ రెడ్డిని మరిచిపోతారన్న భయంతోనే ప్రజల్లోకి వస్తున్నారని ఎద్దేవాచేశారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి మరోవైపు చంద్రబాబు నాయుడు ఇద్దరు ప్రజల్ని నలిపేస్తున్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరి



**జలదంకి, జూన్24, ప్రభాతవార్త:** జలదంకి మండలం లింగరాజు అగ్రహారంలో తాళం వేసిన ఇంట్లో చోరికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. సోమవారం అర్ధరాత్రి జరిగిన ఈ చోరికి సంబంది ంచి ఎస్ఐ లతీవున్నీష తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన మోర్ల సీనయ్య కుటుంభం దైవదర్శనానికి అన్నవరం వెళ్ళారు. అయితే రాత్రివేళ ఇంటి తాళాలు పగులగొట్టి వుండడాన్ని మంగ ళ వారం వాకిలి ఊడ్చేందుకు వచ్చిన మహిళ గుర్తించింది. విషయాన్ని కావలిలో నివాసముంటున్న సీనయ్య అల్లుడు, కుమార్తెలకు ఫోన్‌ద్వార తెలియజేసింది. వారు కంగారుపడి ఎల్ఆర్ అగ్రహారానికి వచ్చి ఇంట్లోకి వెళ్ళి పరిశీలించారు. విషయాన్ని జలదంకి పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఎస్ఐ లతీవున్నీష తన సిబ్బందితో గ్రామానికి వెళ్ళి చోరిజరిగిన నివాసంలో తనిఖీ చేశారు. బీరువాలో వున్న పదిసవర్ల బంగారం, 90వేల నగదును గుర్తుతెలియని దుండగులు దోచుకెళ్ళినట్టు గుర్తించారు. సంఘటనగూర్చి చుట్టుప్రక్కల నివాసాలవారిని విచారించింది. ఈ మేరకు కేసున మోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. నెల్లూరునుంచి వచ్చిన క్లూస్‌టీమ్ పరిశీలన చేసిం ది. ఎన్నడూ లేని విదంగ గ్రామంలో ఇంత బారి ఎత్తున దొంగతనం జరగడంపై అందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన వర్షిత



**అనుమసముద్రంపేట, జూన్ 24, ప్రభాతవార్త :** ఏఎస్‌పేట మండలంలోని కావలి యడవల్లి ఉన్నతపాఠశాలకు చెందిన ముప్పూరి వర్షిత నూజివీడులోని ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిందని హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.శైలజ తెలిపారు. వర్షితను పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

## బ్యాంకు ఖాతా దారులు అపరిచిత కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి




**చేజర్ల జూన్ 24 ప్రభాతవార్త :** ప్రజలు జాగ్రత్తగా లేకుంటే జేబుకు చిల్లి పడుతుందని, గ్రామీణులు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని వెలుగు ఏపిఎం సుజీవన్, ట్రీస్ స్వచ్ఛంధ సేవ సంస్థ సెక్రటరీ షేక్.అహ్మద్ సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం చేజర్ల ఎంపిడిఒ సమావేశ మందిరంలో ఆర్బీఐ వారి సౌజన్యంతో పొదలకూరుకి చెందిన ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ బ్యాంకు ఖాతాదారులకు ఆర్థిక అక్షరాస్యత- సైబర్ మోసాలపై అప్రమత్తత పై అవగాహన సదస్సు నిర్వహించారుజ బ్యాంకు సేవలు, ఆర్థిక మోసాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో భాగంగా పలు రకాల బ్యాంకు పథకాలు, సేవలపై సంపూర్ణ అవగాహన కల్పిస్తు ప్రదర్శించిన గోడ పత్రికలు చూరులను ఆకట్టుకున్నాయి. సంస్థ రిసోర్స్ పర్సన్ వెంకటేశ్వర్లు, ఎ చంద్రశేఖర్ మాట్లాడుతు పొదుపు అవసరం, సైబర్ నేరాలపై బ్యాంకు ప్రతినిదులమంటు అపరిచితుల నుండి వచ్చే మెసేజ్‌లు, ఫోన్ కాల్స్‌కు స్పందించ వద్దన్నారు. ఫోన్‌కు వచ్చే ఓటిపి, డెబిట్ కార్డుల పిన్, సివీవి వంటి నంబర్లు ఇతరులకు చెప్పవద్దన్నారు. అలాంటి గోప్యతా వివరాలను బ్యాంకులు అడగవని గుర్తించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఖాతాదారులకు అందిస్తున్న ప్రత్యేక పథకాలు, సేవలను ఖాతాదారులకు వివరించారు. వ్యక్తిగతప ఆర్థిక ప్రణాళికలను ఏలా తయారు చేసుకోవాలో వివరించారు. నగదు రహిత లావాదేవిలు నిర్వహించడానికి ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. ఫిర్యాదుల వ్యవస్థను ఉపయోగించుకొని సత్వర సక్రమ ఆర్థిక సేవలను పొందాలన్నారు. బ్యాంకింగ్ అంబుడ్స్ మెనును ఉపయోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వెలుగు సిసిలు సుధాకర్, నారాయణమ్మ, వీఒఎ, ట్రీస్, ప్రెసిడెంట్ నౌరాజ్, బ్యాంకు ఖాతాదారులు , స్దానికులు పాల్గోన్నారు.

## బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు ఘనసన్మానం



**మర్రిపాడు, జూన్ 24, ప్రభాతవార్త :** మండలంలోని చుంచులూరు ఉన్నతపాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్ళిన ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, ఉపాధ్యాయులు అశోక్, మురళీ కృష్ణలను మంగళవారం పాఠశాల ప్రధానో పాధ్యా యుడు విజయ భాస్కర్ ఉపాధ్యా యులు, విద్యా ర్థులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ బదిలీపై వెళ్ళిన ఉపాధ్యా యలందరూ ఎంతో నిబద్ధతతో , అంకితభావంతో పనిచేసి పాఠశాల అభివృద్ధికి , విద్యార్థుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారన్నారు. వారి సేవలను కొనియాడారు. పాఠశాలలో సుదీర్ఘ కాలంపనిచేసిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు అశోక్‌కు సన్మానం చేస్తున్న సందర్బంలో విద్యార్థులు ఉద్వేగాన్ని ఆపుకోలేకపోయారు. వారితో తమకున్న అనుబంధాన్ని గురించి తెలిపారు. ఈకార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖాధికారి జొన్నా సత్యనారాయణ, విశ్రాంత ఉపాధ్యాయులు అరుణ, గ్రామానికి చెందిన రాజేంద్రకుమాం, సుబ్బయ్య, ఉపాధ్యాయులు డి.వి.రమణయ్య, మల్లిఖార్జునస్వామి, పెంచలరావ్, బాలాజీ, తిరుపాలు, రహీం, శ్రీనివాసులు, సునీత తదితరులు పాల్గొన్నారు.

## నాగపూర్‌లో నాగరత్నమ్మ



**వింజమూరు, జూన్ 24, ప్రభాతవార్త :** మహారాష్ట్రలోని నాగపూర్ నందు మతిస్థిమితం లేని నాగరత్నమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు అక్కడ పోలీసులు వింజమూరు పోలీసులకు సమాచారం అందించారు. వింజమూరు ఎస్సై వీర ప్రతాప్ తెలిపిన వివరాల మేరకు మతిస్థిమితం లేని నాగరత్నమ్మ తమ గ్రామం వింజమూరు బీసీ కాలనీ అని నా భర్త సుబ్బారావు అని అక్కడ పోలీసులకు తెలపడంతో వారు వింజమూరు పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించారన్నారు. ఈ మేరకు ఆమెను గుర్తుపట్టిన వారు వెంటనే స్థానిక పోలీసు స్టేషన్‌కు వచ్చి పూర్తి సమాచారం అందించగలరని ఎస్సై వీరప్రతాప్ కోరారు. ఆమె కుటుంబ సభ్యుల గురించి సమాచారం సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. సమాచారం కోసం ఎస్సై ఫోన్ నెంబరు 9440796375 ను సంప్రదించాలని తెలిపారు.

## త్రిబుల్ ఐటీలో సీట్లు సాధించిన బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు



**వింజమూరు, జూన్ 24, ప్రభాతవార్త :** వింజమూరులోని బాలికోన్నత పాఠశాల విద్యార్థులు త్రిబుల్ ఐటీలో సీట్లు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.నాగలక్ష్మి తెలిపారు. పాతల ధనలక్ష్మి పదో తరగతిలో 592 మార్కులు సాధించి నూజివీడు త్రిబుల్ ఐటీ పాఠశాలలో అలాగే చట్ట తనుశ్రీ 577 మార్కులతో ఇడుపులపాయ త్రిబుల్ ఐటీలో సీటు సాధించిందని ఆమె తెలిపారు. ఈ సంధ్బంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఆ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా పాఠశాల నుండి ప్రతి సంవత్సరం త్రిబుల్ ఐటీలో సీట్లు సాధిస్తున్న విద్యార్థులు ఉన్నారని, భవిష్యత్తులో కూడా ఇదే పరంపరను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## లారీ అదుపు తప్పి బోల్తా క్లీనర్‌కి,డ్రైవర్‌కి తీవ్రగాయాలు



**సీతారామపురం జూన్ 24 ప్రభాతవార్త :** సెంట్రింగ్ సామానుతో హైదరాబాద్ నుండి వస్తున్న లారీ అదుపు తప్పి బోల్తా పడిన ఘటన మంగళవారం సీతారామపురం మండలంలోని నారాయణమ్మపేట గ్రామ సమీపాన ఉన్న మొదటి ఘాట్ వద్ద చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే సీతారామపురం మండల పరిధిలో జరుగుతున్న జాతీయ రహదారి పనులకోసం హైదారాబాద్ నుండి సెంట్రింగ్ సామానుతో వస్తున్న లారీ నారాయ ణమ్మ పేట గ్రామ సమీపాన ఉన్న మొదటి ఘాట్ మలుపు వద్దకు రాగానే బ్రేకులు ఫైల్ కావడంతో అదుపు తప్పి బోల్తా పడింది. బ్రేకులు పెయిల్ అయిన వెంటనే లారీలో ఉన్న డ్రైవర్ క్లీనర్ ఇద్దరు బైటకి దూకి వేయడంతో క్లీనర్ తలకు ,డ్రైవర్ కాలికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను వెంటనే ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకి తరలించారు. క్షతగాత్రులు నెల్లూరు రూరల్ మండలానికి చెందిన వారిగా గుర్తించారు.

## దివ్యాంగులు అన్ని విభాగాలలో విజయం సాధించాలి ఆర్‌డిఓ సన్ని వంశీకృష్ణ




**కావలిరూరల్, జూన్24 ప్రభాతవార్త :** దివ్యాంగులు అన్ని విభాగాలలో కృషి, పట్టుదలతో విజయం సాధించాలని ఆర్‌డిఒ సన్ని వంశీకృష్ణ దివ్యాంలకు ధైర్యం నింపడం జరిగింది. రాష్ట్ర దివ్యాంగుల పారాక్రీడలు చైతన్యయాత్ర సంద ర్భంగా శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా అద్య క్షులు టిసి.మాల్యాద్రి, కార్యదర్శి కటారి యాదగిరి ఆధ్వర్యంలో జిల్లా రాష్ట్ర, జాతీయ, అంతర్జా తీయస్థాయిలో దివ్యాంగులకు జరగబోవు దివ్యాంగుల క్రీడా చైతన్యయాత్ర మార్గమధ్యంలో మంగళవారం కావలి రెవిన్యూ డివిజనల్ ఆఫీసు వద్దకు చేరడం జరిగింది. ఆర్‌డిఓ సన్ని వంశీకృష్ణ చేతులమీదుగా కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కావలిలోని వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు హాజరై దివ్యాంగుల మిత్రబృందానికి సంఘీభావం తెలపడం జరిగింది. దివ్యాంగులు అన్ని విభాగాల క్రీడలలో విజేతలై మంచి పేరు ప్రతిష్ఠలు తేవాలని, ప్రభుత్వం దివ్యాంగులకు కల్పిస్తున్న 3శాతం రిజర్వేషన్‌లను సద్వినియోగం చేసుకోవాలని సలహా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల గౌరవ అద్యక్షులు షేక్.బాష, రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాకారపు రవిప్రకాష్, విశ్రాంత ఉపతహశీల్దారు మొగల్ సిరాజ్‌బేగ్, వివిధ స్వచ్ఛంద సేవాసంస్థల బాధ్యులు రాయపాటి దిలీప్‌కుమార్, ఎంవియస్ ప్రసాదరావు, గంగపట్నం సురేంద్ర, జమీర్, హరనాథ్, శ్రీనివాసులు, మండవ వెంకటరమణయ్య, రామస్వామి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, జూన్24 ప్రభాతవార్త :** కోవూరులోవెలసి ఉన్న శ్రీ వీరాంజ నేయ స్వామిదేవస్థానంలోమంగళవారం ప్రాత:కాలమునే స్వావి ంవారికి నాగ రాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషే క పూజలను సాంప్రదా యబద ్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనం తరం స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, ఫణీంద్ర స్వామి, భక్తులు ఉన్నారు.

## త్రిబుల్ ఐటీలో సీట్లు సాధించిన గుండెమడగల విద్యార్థులు



**వింజమూరు, జూన్ 24, ప్రభాతవార్త :** వింజమూరు మండలం ఉన్నత పాఠశాల విద్యార్థులు త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించి, ఎన్ఎంఎంఎస్‌లోను ప్రతిభను చాటి పాఠశాల పేరును నిలిపారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకారావు తెలిపారు. సాయి తేజ నూజివీడు షణ్ముఖ ప్రియా ఆర్కే వ్యాలీ, మధుప్రియ ఒంగోలు త్రిబుల్ ఐటీ పాఠశాలలో సీట్లు సాధించారని ఆయన తెలిపారు. అదే విధంగా మరో అయిదుగురు విద్యార్థులు ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికై తమ ప్రతిభను చాటారని తెలిపారు. ఈ విద్యార్థులను పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు ఇదే విధంగా భవిష్యత్తులో కూడా విజయ పరంపరను కొనసాగిస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తూ ఉన్నత స్థానాలను అధిగమించేందుకు కృషి చేస్తామని అందుకు మా ఉపాధ్యాయ బృందం ప్రోత్సాహం పూర్తి స్థాయిలో ఉంటుందన్నారు.

## వికలాంగులకు ముందుగా రేషన్ సరుకులు అందించాలి



**కొడవలూరు, జూన్ 24, ప్రభాతవార్త :** మండలంలో రేషన్ కార్డు పొందిన వికలాంగులకు 26వ తేదీ నుండి నెల చివరి తేదీ వరకు రేషన్ సరుకులు అందించాలని తహసీల్దార్ స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీలర్లతో అవగాహన సమావేశం ఏర్పాటుచేసి ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ఆదేశాలు జారీ చేశారు. మండలంలో వికలాంగులకు రేషన్ సరుకులు ముందుగా పంపిణీ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సారంగపాణి, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కాలువలో దూకి వ్యక్తి మృతి



**తోటపల్లిగూడూరు, జూన్ 24, ప్రభాతవార్త :** తోటపల్లిగూడూరు మండలంలోని కొత్తపాలెం గ్రామంలో బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలువలో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని పంచాదు గ్రామానికి చెందిన పాటే సుధాకర్ అనే వ్యక్తి కొత్తపాలెం గ్రామంలో ఉన్న తన కుమార్తె ఇంటికి ఆ గ్రామంలో జరుగుతున్న దేవుడు తిరునాళ్లకు రావడం జరిగింది. అయితే గత మూడు రోజుల నుంచి సుధాకర్‌కు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో కుమార్తె ఇంటి వద్దనే ఉన్నాడు. మంగళవారం తెల్లవారుజామున సుధాకర్ బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న తోటపల్లిగూడూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## త్రిబుల్ ఐటీలో అత్యధిక సీట్లను సాధించిన బాలుర పాఠశాల విద్యార్థులు

**వింజమూరు, జూన్ 24, ప్రభాతవార్త :** వింజమూరులోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు త్రిబుల్ ఐటీలో అత్యధిక సీట్లు సాధించి పాఠశాల పేరును ఉన్నత స్థాయిలో నిలిపారని ప్రధానోపాధ్యాయులు సీహెచ్ మాలకొండయ్య తెలిపారు. రాష్ట్రంలోని వివిధ త్రిబుల్ ఐటీ కళాశాలలో తమ పాఠశాల విద్యార్థులు సీట్లను సాధించి పాఠశాల పేరును సార్థకం చేశారన్నారు. జి.జ్ఞాపిక ఎస్‌కే అఫ్జల్, లీలా, హిమజ, ఎస్.రమ్యలతా, వి.వేదిక్‌లు నూజివీడు త్రిబుల్ ఐటీ కళాశాల నందు ఎస్‌కే నహీంబి, నందిని చిత్ర, శ్రీఆర్కే ర్యాలీ, వై.యశ్వంత్, ఎన్.సాధిక్, ఎస్‌కే ఆశ్యా ఒంగోలు, కే.అజయ్ శ్రీకాకుళం త్రిబుల్ ఐటీలో సీట్ల సాధించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను ఆయనతో పాటు కలిసి ఉపాధ్యాయ బృందం అభినందించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను పలు పోటీ పరీక్షలకు ప్రారంభం నుంచే తర్ఫీదు అందిస్తూ వారికి ప్రోత్సాహం అందిస్తున్న ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## అధిక మోతాదులో రసాయనిక ఎరువులు వాడడం నష్టం కలిగిస్తుంది : ఏఒ పి .హిమబిందు




**చేజర్ల జూన్ 24 ప్రభాతవార్త :** రైతువు వరి పంట సాగు చేసే టప్పుడు అధిక మొత్తంలో రసాయనిక ఎరువులు వాడడం వల్ల చౌడు భూములుగా మారి రైతుకు పంట దిగుబడి తగ్గి నష్టం చేకూరుతుందని మండల వ్యవసాయాధికారి పి.హిమబిందు తెలిపారు. ఈ సందర్భంగా చేజర్ల మండలంలో కోటితీర్ధం, యనమదల గ్రామాల రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది, కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతు అధిక మోతాదులో రసాయన ఎరువులు వాడడం వలన భూమి చౌడు బారుతుందని తెలియజేశారు. రైతులు పచ్చి రోట్ట ఎరువులు, జీలుగా జనుము, పిల్లిపెసర, ఎరువులు వాడాలని తెలిపారు. నారుమడిలో నారు కట్టలు తెగిపోకుండా ఉండడానికి జిప్సం వాడాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు సుజాత, హేమలత, హసన్‌కుమార్ రైతులు పాల్గోన్నారు.

## ప్రశాంతమ్మ సైనికుడుగానే పని చేస్తా దొడ్ల మల్లిఖార్జున్



**ఇందుకూరుపేట, జూన్ 24, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం కుడితిపాలెం కాకర్ల దిబ్బ కాలనీలో జరిగిన ఘోరం.. ఇంకా ఏ అక్క చెల్లెమ్మకు జరగకూడదు. దానికి ప్రశాంతమ్మ ఎప్పుడు కోడూరు నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటారు అని ఇందుకూరు మండల టీడీపీ యూత్ లీడర్ దొడ్ల మల్లిఖార్జున తెలిపారు. హాస్పిటల్‌లో ఉన్న చెంచమ్మను కలిసి ధైర్యం చెప్పారు. మనకు ఎప్పుడు ప్రశాంతమ్మ అండగా ఉంటుంది నువ్వు ఎక్కువ ఆలోచించకుండా ధైర్యంగా ఉండు అని ఆపాపకు ధైర్యం చెప్పారు. రెండు రోజుల నుండి పాపని కలుస్తూ పాపా యోగ క్షేమాలు తెలుసుకుంటున్నారు. ఆయనతో పాటు కుడితిపాలెం ఇన్‌ఛార్జీ, వీఆర్వో హరి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కలువాయి వికసిత్ భారత్ సంకల్ప సభ




**కలువాయి జూన్ 24 ప్రభాతవార్త :** కలువాయిలో వికసిత్ భారత్ సంకల్ప సభ కార్యక్రమాన్ని మంగళవారం బిజెపి పార్టీ వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు ఆద్వర్యంలో నిర్వహించారు. 11 సంవత్సరాల బిజెపి పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమంపథకాల గురించి పలువురు బిజెపినాయకులు వివరించారు. ఈకార్యక్రమంలో పార్టీ మండలాద్యక్షులు మల్లికార్జునమాజీ మండలాద్యక్షులు దండు పెంచలయ్య, జిల్లా ఉపాధ్యాక్షులు చంద్రమోహన్ చౌదరి ప్రసాద్, తదితరులు పాల్గోన్నారు.

## పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు సమస్యలను పరిష్కరించాలి

- రైతు కూలీ సంఘం డిమాండ్




**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 24, ప్రభాతవార్త :** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాస సమస్యలను పరిష్కరించిన తర్వాతే ప్రాజెక్టు నిర్మాణంలోకి వెళ్లాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జి సునీత డిమాండ్ చేశారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ పిలుపులో భాగంగా మంగళవారం నెల్లూరు కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ముందుగా గాంధీ బొమ్మ నుంచి ర్యాలీగా వచ్చి ధర్నా జరిపారు. ధర్నానుద్దేశించి జి సునీత మాట్లాడుతూ పోలవరం నిర్వాసిత గ్రామమైన కొండ మొదలు పంచాయతీ సర్పంచ్ వేట్ల విజయ సోమవారం నుంచి నిరసన దీక్షకు పూనుకున్నారు. ఈ దీక్షకు మద్దతుగా, పునరావాస సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు ఆందోళనలకు పూనుకున్నామని తెలిపారు. 5 లక్షల మంది ప్రాజెక్టు నిర్వాసితులని గ్రామాల నుంచి ఖాళీ చేసి వారి పునరావాస సమస్యలను పరిష్కరించకుండా వారిని గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులందరికీ భూమి,అడవి, సంపూర్ణమైన పునరావాసం దక్కాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివి రమణయ్య మాట్లాడుతూ ఆదివాసుల జీవించే హక్కు, నివసించే హక్కులకు ఎలాంటి భంగం కలిగించరాదని, నేషనల్ పార్క్ పేరుతో ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించరాదని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు కింద వందల గ్రామాలు ముంపుకు గురై లక్షల మంది నిర్వాసితులవుతున్నా వారిని పట్టించుకోకుండా బనకచర్ల ప్రాజెక్టును ముందుకు తేవడంలో కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు పొందడానికేనన్నారు. ఏఐఎఫ్‌టియు (న్యూ) జిల్లా నాయకులు లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ బహుళ జాతి కంపెనీల ప్రయోజనాల కోసం నిర్మించే ప్రాజెక్టుల క్రింద నిర్వాసితులు అయ్యే ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని, గిరిజనులను అడవుల నుంచి ఖాళీ చేయించి ఈఅడవులను బడబడా కంపెనీలకు కట్టబెట్టే కుట్ర దాగి ఉందని తెలిపారు. పోలవరం నిర్వాసితులకు రాష్ట్ర ప్రజలంతా మద్దతుగా నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్ సుబ్బరాయుడు, స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి పి కొండమ్మ, జిల్లా నాయకురాలు ఎల్ శ్యామల, ఏఐఎఫ్టీ యు న్యూ జిల్లా నాయకులు పి.యానాదయ్య, సండే మార్కెట్ యూనియన్ నాయకులు పి శరణన్, గ్రామాల నుంచి వచ్చిన రైతు కూలీ సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల ఆరోపణలను హాస్యాస్పదం



**నెల్లూరు, జూన్ 24, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేసిన వ్యా ఖ్యలను బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ ఖండించారు. ఆమె ఆరోపణలు పూర్తిగా నిరాధా రమైనవని, హాస్యాస్పదంగా ఉన్నాయని ఆయన వ్యా ఖ్యానించారు. బీజేపీ ఎవరికి ఊడిగం చేయదు. మేము దేశ ప్రయోజనాల కోసమే పని చేస్తాం. గతంలో కాంగ్రెస్ అనేక అపవిత్ర పొత్తులు పెట్టుకుంది అని ఆయన విమర్శించారు. పోలవరం, ప్రత్యేక హోదా విషయంలో బీజేపీ చిత్తశుద్ధితో ఉందని, విభజన హామీలను నెర వేర్చేందుకు కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను విభజించి రాష్ట్రానికి నష్టం చేసిన పార్టీ కాంగ్రెస్‌యేనని గుర్తు చేశారు. ఆ తప్పుల బాధ్యతను బీజేపీపై నెట్టాలని షర్మిల ప్రయత్నించడం తగదన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అంటే కేంద్ర, రాష్ట్రాలు కలిసి అభివృద్ధి కోసం పని చేయడం, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోంది అని అన్నారు. ప్రభుత్వ పథకాలు అమలుకు సమయం పట్టే విషయాన్ని గుర్తు చేస్తూ మీ పార్టీ బలోపేతం కావాలని బీజేపీపై నిరాధార ఆరోపణలు చేయడం తగదు అని స్పష్టం చేశారు. బీజేపీ దేశాభివృద్ధి పథంలో నడుస్తోందని ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలిపారు.

## రేషన్ డీలర్ల సమావేశం



**బిట్రగుంట జూన్ 24 ప్రభాతవార్త:** బోగోలు మండల పరిధిలోని రేషన్ డీలర్లతో మంగళవారం తహసీల్దార్ వారి కార్యాలయంలో సమావేశం జరిగింది.. ఈ సమావేశం నందు జూలై మాసంనకు సంబంధించి రేషన్ పంపిణీని సజావుగా నిర్వహి ంచ వలసిన దిగా తహసీల్దార్ ఎస్. శ్రీనివా సుల రెడ్డి డీలర్లని ఆదేశించారు.. 65 సంవత్సరాల పైబడినవారు, దివ్యాం గులు మంచానికే పరితమైన వ్యాధిగ్రస్తులకు జూలై నెలకు సంబంధించిన రేషన్ ను ఈ నెల 26 నుంచి 30 తేది వరకు వారి ఇంటి వద్దకే వెళ్లి డీలర్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆద్దేశించినందున అందరు డీలర్లు సదరు ఆదేశాలను తప్పక పాటించాలని, జులై మాసము 1 వ తేదీ నుండి జరుగు నిత్యావసర సరుకులు పంపిణీ ప్రతి ఒక్క రేషన్ డీలర్ ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో అనగా ఉదయం గం.8.00ల నుండి మధ్యాహ్నం గం.12.00ల వరకు, సాయంత్రం గం.4.00ల నుండి గం.8.00ల వరకు పంపిణి చేయ వలెనని, అదే విధంగా గ్రామ రెవెన్యూ అధికారులు తమ పరిధిలోని రేషన్ షాపుల్లో నిత్యావసర సరుకుల పంపిణీని నిత్యం పర్యవేక్షించ వలసి యున్నదని తహసీల్దార్ ఆదేశించారు.రేషన్ పంపిణి తో పాటు ఇంకను ఈ కె వైసీ ఎవరైనా చేసుకోవాల్సి వున్న ఈ నెల 30 వ తేది తో గడువు ముగియనున్న దృష్ట్యా తప్పనిసరిగా వారికి అవగాహనా కల్పించి పూర్తి చేయాల్సి నదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కావలి సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారు విజయమ్మ , డిప్యూటీ తహశీల్దారు భరత్ కుమార్,కార్యాలయపు సిబ్బంది గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## బాధ్యతగా విధులు నిర్వహించాలి



**కోవూరు, జూన్24 ప్రభాతవార్త :** సచివాలయంలో పనిచేసే ప్రతి ఉద్యోగి వారికి కేటాయించిన విధులు బాధ్యతలను పారదర్శకంగా నిర్వహించేలా తగు చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న సచివాలయం-3ను మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన సర్వేలను సకాలంలో పూర్తి చేసేలా ప్రతి సచివాలయ ఉద్యోగి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా సచివాలయంకు వచ్చే ప్రజలకు అవసరమైన సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు.

## పాడి రైతులకు చేసిన సేవలు నిలిచిపోతాయి



**కోవూరు, జూన్24 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు సంవర్ధక శాఖ సమావేశ మందిరంలో మంగళవారం ఈ కార్యాలయంలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన వెటర్నరీ అసిస్టెంట్ సజ్జాద్‌అహ్మద్‌ను , వీరిలో పాటు డాక్టర్ వాణి శంకర్‌ను రైతులు , పశు సంవర్ధక శాఖ ఉద్యోగులు, అధికారులు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య మాట్లాడుతూ సజ్జాద్ అహ్మద్ ఈ ప్రాంతంలో వెటర్నరీ అసిస్టెంట్ గా పనిచేస్తూ రైతుల మన్ననలను పొందారన్నారు. పాడి రైతులు ఎప్పుడు పిలిచినా యుద్ధప్రాతిపదికన వారికి తగు సలహాలు, సూచనలు ఇవ్వడమే కాకుండా వైద్య సేవలు కూడా సకాలంలో వారికి అందజేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో పనిచేసే వారికి బదిలీలు తప్పవని, అయితే ఆ పదవిలో ఉన్నప్పుడు ప్రజలకు మనం ఏం చేశామో అది చిరస్థాయిగా ఉండిపోతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రైతులు నేతలు మల్లికార్జున్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పలు సూచనలు చేశారు. సజ్జాద్ అహ్మద్‌తో పాటు డాక్టర్ వాణి శంకర్‌ను కూడా ఈ సందర్భంగా సత్కరింఇ సన్మానం చేశారు.

## అన్న క్యాంటీన్‌కు స్థలం పరిశీలించిన తహసీల్దార్ స్వప్న



**ముత్తుకూరు, జూన్ 24, ప్రభాతవార్త** పేద ప్రజలకు భోజన సదుపాయాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన అన్న క్యాంటీన్ సంబంధించి ముత్తుకూరు ఆర్టీసీ బస్టాండ్ పక్కన ఉన్న స్థలాన్ని తహసీల్దార్ స్వప్న తో పాటు మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, ఎంపీ డీవో నాగమణి, ఈ ఓపిఆర్డి హేమంత్ బిజెపి నాయకులు కాకుటూరు రవీందర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ స్థల పరిశీలన చూడడం జరిగిందని, పై అధికారులు దృష్టికి తీసుకెళ్లి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బొలికర్ల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు చెరువు, పంట కాలువల ఆక్రమణలను పరిశీలించిన ప్రత్యేక బృందం



**ఆత్మకూరు,జూన్24,ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని చెరువు పరిధిలోని పంట కాలువలు, చెరువు ఆక్రమణలకు గురికావడంతో తమ పొలాలకు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆత్మకూరుకు చెందిన రైతులు , రైతు నాయకులు లోకాయుక్తకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రత్యేక నివేదికను అందజేయాలని ఇరిగేషన్ అధికారులను లోకాయుక్త ఆదేశించింది. దాంతో మంగళవారం తిరుపతి నుండి వచ్చిన ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ వరప్రసాద్, నెల్లూరు సూపరెంటెంట్ ఇంజనీర్, దేశ్‌నాయక్, ఆత్మకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి, ఆత్మకూరు తహసిల్దార్ పద్మజాకుమారిల ప్రత్యేక బృందం పరిశీలించారు. పట్టణంలోని స్పార్క్‌సిటీ ప్రాంతం నుండి చెరువు వరకు కాలువలను, అలుగులను, ఆత్మకూరు చెరువును బృందం పరిశీలించారు.ఈసందర్భంగా చీఫ్ ఇంజనీర్ వరప్రసాద్ మాట్లాడుతూ ఆత్మకూరు చెరువు సాగునీటి పరిధిలో సాగునీటి కాలువలు ఆక్రమణలకు గురయ్యాయని వీటివలన తమ పంటలకు సాగునీరు అందక ఇబ్బందికరంగా ఉందని వచ్చిన ఫిర్యాదుతో లోకాయిఉక్త ఇచ్చిన ఆదేశాలతో చర్యలు చేపడతామన్నారు. ఈ బృందం స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల వద్ద ఉన్న రికార్డులను పరిశీలించారు.

## ఘనంగా సంయుక్త సేవాసంస్థ వార్షికోత్సవ వేడుకలు



**కావలిరూరల్, జూన్24 ప్రభాతవార్త :** సంయుక్త సేవాసంస్థ పదవ వార్షికోత్సవం, సంయుక్త నృత్యకళా నిలయం రెండవ వార్షికోత్సవ వేడుకలు కావలి పట్టణంలోని శ్రీనివాస కళ్యాణమండపం నందు సంయుక్త సేవాసంస్థ అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, ఆయన కుమార్తె సంయుక్త నృత్యక ళానిలయం నాట్యగురువు గంగపట్నం లిఖితల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, రాజ్యసభసభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావుయాదవ్‌లు, గౌరవ అతిథిగా బుల్లితెర, సినీనటులు వాసుదేవరావ్‌లు హాజరైనారు. ఈ కార్యక్రమంలో సంయుక్త నృత్యకళానిలయం చిన్నారులు ఆనందోభరితంగా నృత్యప్రదర్శనచేసి అందరిని ఆకట్టుకోవడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రృష్ణారెడ్డి మాట్లాడారు. సంయుక్త సేవాసంస్థ 2015లో స్థాపించినప్పటినుంచి ఎన్నోకష్టాలు, బాధలుపడి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఈ సంస్థను ఒక మంచి ఉన్నతస్థితికి తీసుకురావడం జరిగిందన్నారు. ఒక ఆటోడ్రైవర్‌గా జీవనం సాగిస్తూ ఎన్నో సామాజిక సేవాకార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నామన్నారు. వారి కుమార్తె గంగపట్నం లిఖిత ఏర్పాటుచేసిన నృత్యకళానిలయంనకు నివేశనస్థలం మంజూరు చేయించుటకు నావంతు సహాయ, సహకారాలు త్వరితగతిన అందచేస్తానని తెలిపారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావుయాదవ్ మాట్లాడారు. సామాజిక సేవాతత్పరులు సురేంద్ర కుమార్తె నాట్యగురువు లిఖిత అనారోగ్యంతో ఎన్నో కష్టాలు, సమస్యలతో బయటపడి ఆరోగ్యంతో మనముందున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే దగుమాటి నివేశనస్థలం మంజూరు చేయిస్తే నృత్యకళానిలయంనకు ఎంపి నిధులనుండి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. నృత్యకళానిలయం చిన్నారులు ఆనందోభరితంగా, నిరాటంకంగా నిర్వహించిన నృత్యప్రదర్శనకు 25వేల రూపాయల చెక్కును బిఎంఆర్ చారిటబుల్‌ట్రస్ట్ నుంచి అందచేయడం జరిగింది. సురేంద్ర, లిఖితలు మాట్లాడారు. 2015 సంవత్సరం నుంచి ఇప్పటివరకు సంయుక్త సేవాసంస్థను విజయవంతంగా నిర్వహిస్తున్నామంటే ఎందరో మహనుభావులు, మనసున్న దాతల సహాయ, సహకారాలతో విజయవంతంగా కొనసాగిస్తున్నామని అందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురిని సురేంద్ర, లిఖితలు దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది.

## ఎన్‌టిఆర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతిలివ్వండి



**జలదంకి, జూన్24,ప్రభాతవార్త:** ఆంధ్రరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశంపార్టి వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు విగ్రహ ఏర్పాటుకు అనుమతిలివ్వాలని మండలపార్టి అధ్యక్షుడు పులిగుంట మధుమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్‌దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.జలదంకి గ్రామపార్టి అధ్యక్షుడు వింతా సుబ్బారెడ్డి,సీనియర్‌నేత పూనూరు భాస్కర్‌రెడ్డి, పెద్దసంఖ్యలో నాయకులు కార్యకర్తలు తహసిల్‌దార్ కార్యాలయ డిప్యూటి తహసిల్‌దార్ జులియాబాయిని కలిసి నందమూరి విగ్రహ ఏర్పాటు ఆవశ్యకతను గూర్చి వివరించారు.స్థానిక ఆర్‌టిసిబస్టాండ్ సమీపంలోవున్న పంచాయతి స్థలం అనువైనదిగ పార్టి గుర్తించి నిర్ణయించిందని తెలిపారు. పంచాయతి అనుమతులు కూడ ఇప్పటికే పొందివున్నామని కావున తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. ఎప్పటినుంచో ఎన్‌టిఆర్ అభిమానులు,నాయకులు,కార్యకర్తలు సమిష్టగ విగ్రహ ఏర్పాటుకు నిర్ణయించారని,కావున పార్టి కోరికను మన్నించి అనుమతులివ్వాలని వారు కోరారు,డిటిని కలసిన వారిలో గోపన్నపాళెం టిడిపినేత మాదిరెడ్డి సుబ్బారెడ్డి,ఏగూరి రఘు,కూరపాటి సుధాకర్‌రెడ్డి,ఒంగోలు మదన్,కుంకు వెంకటేశ్వర్లు,మారుబోయిన నారాయణ,కమ్మపాళెం చిన్నబ్బయ్య,గోసురాములు,కూరపాటి దయాకర్‌రెడ్డి ,భీమవరపు తిరుపతయ్య,దేవరపల్లి రవిరెడ్డి తదితరులు వున్నారు.

## సాయి చారిటబుల్‌ట్రస్ట్‌కు మూడు కుట్టుమిషన్లు వితరణ




**కావలిరూరల్, జూన్ 24 ప్రభాతవార్త :** ప్రవాస భారతీయులైన యుఎస్ఎలో ఉంటున్న దోనె సురేష్, గొండి శ్రీనివాస్‌ల సహకారంతో కావలి పట్టణంలోని శ్రీ సాయి చారిటబుల్‌ట్రస్ట్‌కు మూడు కుట్టుమిషన్లు వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సాయిచారిటుబుల్‌ట్రస్ట్ ఛైర్మన్ పొన్నగంటి మాధవి మంగళవారం హర్షం వ్యక్తంచేసి మాట్లాడారు. గత 5 సంవత్సరాలుగా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవలను గుర్తించి పేద, మధ్య తరగతి మహిళల జీవనోపాధికి సహకరించే శిక్షణ కేంద్రంకు స్వచ్ఛందంగా సురేష్, శ్రీనివాసులు కుట్టుమిషన్లు వితరణ చేయడంపట్ల ధన్యవాదాలు తెలియచేయడం జరిగిందన్నారు. వారు అందించిన కుట్టుమిషన్లతో నూతన శిక్షకులకు శిక్షణ ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పటికే దాదాపు వెయ్యి మంది మహిళలకు వివిధ సంస్థల సహకారంతో ఇచ్చిన శిక్షణకు గత రిపబ్లిక్ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ ప్రశంసించడం జరిగిందన్నారు.

## కృత్రిమ గర్భోత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, జూన్24 ప్రభాతవార్త :** పశు సంవర్ధక శాఖలో పనిచేసే వైద్యులు పశు సంవర్ధక శాఖ సహాయకులు వారికి కేటాయించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ పాడి రైతుల్లో కృత్రిమ గర్భోత్పత్తిపై మరింత అవగాహన కల్పించేలా తగు చొరవ తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న కార్యాలయంలో మంగళవారం పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు, విడవలూరు మండలానికి సంబంధించిన పశు వైద్యులు, పశు సహాయకులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెయ్యదూడల పథకంపై పాడి రైతుల్లో మరింత అవగాహన కల్పించి పాల ఉత్పత్తిని ఘనసీయంగా పెంచేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని రెండు మండలాల్లో ఈ నెల 26 వ తేది నుంచి జూలై 10వ తేది వరకు నట్టల నివారణ మందుల కార్యక్రమం ఉంటుందని, దీనిని విజయవంతం చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై పాడి రైతుల్లో మరింత అవగాహన కల్పించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాలకు సంబంధించిన పశు వైద్యులు డాక్టర్ గౌతమ్, డాక్టర్ ఎన్. సుష్మ, డాక్టర్ ప్రీతి సాల్మన్, డాక్టర్ షబానా, వెటర్నరీ అసిస్టెంట్ శివకుమార్, పశు సహాయకులు ఉన్నారు.

## ప్రతి మాదిగ పల్లెలో ఎమ్మార్పిఎస్ జండా రెపరెపలాడాలి




**జలదంకి, జూన్24,ప్రభాతవార్త:** జులై 7నాటికి మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి ఆవిర్భవించి 30వసంతాలు పూర్తిచేసుకుంటున్న శుభసందర్భాన ప్రతి మాదిగ పల్లెలో ఎమ్మార్పియస్ జండాను రెపరెపలాడించాలని ఎమ్మార్పియస్, ఎంఎస్‌పి జిల్లా ఇన్‌చార్జ్ మంద వెంకటేశ్వరరావు మాదిగ,ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు మరియు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పందిటి అంబేద్కర్ మాదిగలు పిలుపునిచ్చారు.జలదంకి మండలం ఎల్‌ఆర్ అగ్రహారం పంచాయతి పరిదిలోని తాగేటివారిపాలెంలో మంగళవారం ఎమ్మార్పియస్, ఎంఎస్‌పి సంస్థాగత నిర్మాణం,ఆవిర్భావ దినోత్సవాలపై సమీక్షాసమావేశం నిర్వహిం చారు.ఈసందర్భంగ వారు మాట్లాడుతు ఎస్సి వర్గీకరణతోపాటు సమాజంలో అన్ని వార్గలకోసం పాటుపడిన చరిత్ర ఎంఆర్‌పిఎస్ ఉద్యమనేత మందకృష్ణ మాదిగకు వుందని పేర్కొన్నారు.అంతేకాకుండ వికలాంగులకు,వితంతువులు,వృద్దుల పెన్షన్ పెంపులో మందకృష్ణ మాదిగలో కీలక భూమిక పోషించాడని తెలియజేశారు.ఎంఎస్పి రాష్ట్ర నాయకుడు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ,మహిళా ఇన్‌చార్జ్ గేరా జానకిమాలలు మాట్లాడుతు జులై ఏడు నాటికి మాదిగ పల్లెలో పండుగ వాతావరణం ఏర్పాటుచేసి జండాను ఎగురవేయాలని పిలుపుని చ్చారు. అనంతరం తాగేటివారిపాలెం నడిబొడ్డున జండా అవిష్కరణకుగాను శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పియస్,ఎంఎస్‌పి నాయకులు చెరుకూరు వెంకటేష్ మాదిగ,పందిటి శివప్రసాద్ మాదిగ,దేవరపల్లి మాదవ మాదిగ,గోచిపాతలవెంకటరమణ మాదిగ,పాజర్ల శ్రీనివాసులు మాదిగలతోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు,యువకులు పాల్గొన్నారు.

## గర్భవతులు రక్తహీనతను అధిగమించాలి



**కావలిరూరల్, జూన్24 ప్రభాతవార్త :** గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకుని రక్తహీనతను అధిగమించాలని కావలి రాజీవ్‌నగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు డాక్టర్ మేఘనాథ్ చౌదరి తెలిపారు. డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో కావలి అరుంధతీయపాలెంలోని 1, 2 బిట్లలోని అంగన్‌వాడి కేంద్రాలలో మంగళవారం మహిళలకు, గర్భవతులకు, బాలింతలకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిం. ఈ సందర్భంగా డాక్టర్ మేఘనాథ్ చౌదరి వారికి వైద్యపరీక్షలు నిర్వహించి మాట్లాడారు. గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. గర్భవతులు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ ఛైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, పియుసి కమ్యూనిటి ఆర్గనైజర్ సునీత, ఎఎన్ఎం సోనియ, ఆశాకార్యకర్త సౌందర్య, వార్డు మహిళ సంక్షేమ కార్యదర్శులు బిందు, దివ్య, అంగన్‌వాడి టీచర్లు, విజయలత, విజయకుమారి, గర్భవతులు, బాలింతలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## 89 రోజులుగా కొనసాగుతున్న చలివేంద్రం



**కావలిరూరల్, జూన్24 ప్రభాతవార్త :** కావలి తుమ్మలపెంట బస్టాండ్ సెంటర్‌లోని మున్సిపల్ చేపలమార్కెట్ పక్కన అభ్యు దయ చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పా టుచేసిన చల్లని మినరల్‌వాటర్ చలివేంద్రం గత 89 రోజులుగా వేసవిలో గొంతెం డుతున్న ప్రజలకు దాహార్తిని తీరుస్తుంది. పట్టణంలో ఎన్నో చలివేంద్రాలు ఉన్నాయి కాని, వాటిని సరిగా కొనసాగిం చలేకపో యారు. కాని, గత మూడు నెలలుగా ఈ చలివేంద్రాన్ని దాతల సహకారంతో ట్రస్ట్ నిర్వాహకులు పఠాన్ ఖాదర్‌బాష నిర్విరామంగా నడుపుతున్నందున ప్రజలు ఆయనను అభినందిస్తున్నారు. మంగళవారం ఈ చలివేంద్రానికి ఎపియస్‌ఆర్‌టిసిలో ఎడిఎగా పనిచేస్తున్న దాకారపు రవిప్రకాష్ మినరల్ వాటర్ సౌకర్యం కల్పించడం జరిగిందని నిర్వాహకులు ఖాదర్‌బాష తెలిపారు. ఈ చలివేంద్రం వద్దకు పాఠశాల విద్యార్థులు, ప్రయాణీకులు, మార్కెట్‌కు వచ్చిన ప్రజలు, పాదాచారులు వచ్చి తమ దాహార్తిని తీర్చుకుని వెళుతున్నారు. వేసవి ఉన్నంతవరకు చలివేంద్రంను నడుపుతానని నిర్వాహకులు తెలిపారు.

## సహారా ఎడ్యుకేషనల్ సేవలు అభినందనీయం

- ఎంఇఒ దిలీప్‌కుమార్




**బుచ్చి జూన్ 24 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డవలప్‌మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో రామచంద్రారెడ్డి నగర్ కాలనీ పాఠశాల నందు ఒకటి నుండి ఐదో తరగతి వరకు చదువుతున్న బాల బాలికలకు 83 మందికి నోటి బుక్స్ పెన్నులు, పెన్సిల్స్ పంపీణి కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధులుగా ఎంఇఒ దిలీప్‌కుమార్ వ్యవహారించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సహారా ఎడ్యుకేషనల్ డవలప్‌మెంట్ వారు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. పేద విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపీణి చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సంస్దకు సొంత నిధులు ఏమిలేవు దాతల సహకారంతో ఈకార్యక్రమాన్ని చేస్తున్న సంస్ద వ్యస్దాపకులు యజ్ఞానిభాషా సేవలు అభినందనీయం. ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు మాట్లాడుతు పేదవారి బిడ్డలు చదువుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమానికి సహాయసహకారాలు అందించిన దాత విజయ్‌కుమార్‌కి సంస్ద వ్యవస్దాపకులు యజ్ఞానిభాషా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పటాన్ రహమతుల్లా, రబ్బాని,షేక్ షబ్బీర్, పాఠశాల ఉపాధ్యాయులు, కాకి శ్రీనివాసరావు, విపి వరలక్ష్మీ, షేక్ రసూల్ బేగం, రమాదేవి,కృష్ణ ప్రసాద్, పిల్లలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎరువుల యాజమాన్య పద్ధతులు తప్పనిసరి



**కోవూరు, జూన్24 ప్రభాతవార్త :** ప్రస్తుతం వనయవసాయ సాగు చేసే రైతులు ఎరువుల యాజమాన్య పద్ధతులు సక్రమంగా పాటించాలని నెల్లూరు జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు మారుతీదేవి తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం పడుగుపాడు, చెర్లోపాలెం గ్రామాల్లో రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో ఎన్‌పికే పోషకాలు ఏ దశలో వేయాలంటే.. నత్రజని మొక్క పెరుగుదలకు అవసరం కనుక నాట్లువేసిన తర్వాత, మరలా చివరగా చిరుపుట దశలో వేయాలని సూచించారు. ఒక ఎకరానికి మూడు కట్టలు మాత్రమే వేయాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. ఎక్కువ మోతాదులో వాడితే తెగుళ్ల సమస్యతో పాటు సాగు ఖర్చు పెరుగుతుందన్నారు. భాస్వరం మాత్రం దుక్కిలోనే వేయాలని, ఇది వేరు వ్యవస్థ ఎదుగుదలకు ముఖ్యమన్నారు. భాస్వరాన్ని అసలు పై పాటుగా వేయకూడదని తెలియజేశారు. పోటాష్‌ను మాత్రం రెండు దఫాలుగా వేయాలని, ఒకటి నాట్లు వేసిన తర్వాత, రెండవ దఫా చిరుపుట దశలో వేయాలని సూచించారు. ఇది మొక్కకు రోగ నిరోధక శక్తిని పెంచేలా చొరవ తీసుకుంటుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి టి. రజని రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు మౌనిక, నారాయణలు ఉన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Narra Srinivasa Rao, Son of Late Narra Kondayya, residing at D. No. 7-809, Plot No. 70, Adarsh Nagar, Mudidam, Vizianagaram, Andhra Pradesh-535005, have changed my name to Narra Srinivasulu and shall hereafter be known as Narra Srinivasulu for all official and legal purposes. (Ro.No.11199)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్లు కలిపించాలి



**ఏపీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్**
**- గిరిజనులను చట్టసభలకు పంపాలి**
**- కేంద్రం , రాష్ట్రాలు ఇచ్చే నిధులు గిరిజనలకు పూర్తి స్థాయిలో ఖర్చు పెట్టాలి**

**నెల్లూరు కార్పొరేషన్,జూన్ 24 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మైదాన ప్రాంతంలోని రాష్ట్ర జనాభాలో సగభాగం ఉన్న మైదాన ప్రాంత గిరిజనులకు గత 60 సంవత్సరాలుగా చట్ట సభలలో ఎంపీ,ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలుగా అవకాశం లేకపోవడం వల్ల నేటికీ మైదాన ప్రాంత గిరిజనులు కనీస అవసరాలకు నోచుకోవడం లేదని వారి అభి వృద్ధి కోసం రాజకీయ రిజర్వేషన్లు కచ్చితంగా కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు,గిరిజన ప్రజా సమాఖ్య (జిపిఎస్ ) వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్ నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మంగళవారం నెల్లూరు నగరంలోని స్థానిక అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వడిత్యా శంకర్ నాయక్ మాట్లాడుతూ 2026 లో దేశ వ్యాప్తంగా జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో దాదాపు 20 లక్షల జనాబా కలిగిన మైదాన ప్రాంత గిరిజనులకు జిల్లాల ప్రాతిపదికన నియోజకవర్గాలను పునర్విభజించి రాజకీయ రిజర్వేషన్లు కలి పించాలి కోరారు. మైదాన ప్రాంత గిరిజనులకు చట్ట సభలలో ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల నేటికీ కూడా, కూడు,గూడు,నీడకోసం పరితపిస్తున్నా రు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏటా గిరిజ నులకు కేటాయించే కోట్ల రూపాయుల నిధులు సక్రమంగా వినియోగించకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో ఈ ప్రాంత గిరిజనులు సంక్షేమం ,అభివృద్ధి జరగలేదన్నారు. విద్యలో,ఉపాధిలో తీరని అన్యాయం జరుగుతుందని ,సామాజికంగా వెనుకబాటుకు గురయ్యారని బాధను వ్యక్త పరిచారు . ఈ సమస్యలకు పరిష్కారం జరగాలంటే మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్లు ఉండాలన్నారు. అలాలేని పక్షంలో గిరిజనులు చేసే ప్రజాస్వామ్య పోరాటాలకు ప్రభుత్వాలు బాధ్యత వహించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిపిఎస్ రాష్ట్ర నాయకులు తలపల జయవర్ధన్ , చేవూరి శ్రీనివాసులు , ఈ.హనుమంతునాయక్, పి.దర్గా నాయక్,ప్రసన్న కుమార్,యాటగిరి శివ, యాటగిరి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేఆదేశాలతో సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి



**కావలిరూరల్, జూన్24 ప్రభాతవార్త** కావలి శాసనసభ్యులుదగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం కావలి టిడిపి కార్యాలయంలోముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 33 మంది లబ్దిదా రులకు32,29,298 రూపాయల సిఎం ఆర్ఎఫ్చెక్కులను టిడిపినా యకులు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధిప్రదాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాలమేరకు ఈ చెక్కులను పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులలోనే 4,36,63,040 లక్షల రూపాయల చెక్కులను కావలి నియోజవకర్గంలోని లబ్ది దారులకు అందచేయడం జరిగిందని తెలిపారు. సిఎం సహాయనిధికి నమోదు చేసుకున్న నెలరోజుల్లోనే లబ్దిదారులకు అందచేసిన ఘనత టిడిపి ప్రభుత్వానిదేనని తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద అందుబాటులోకి రాని వైద్యఖర్చులు సిఎం సహనిధి ద్వారా లబ్దిదారులకు అందచేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సిఎం సహాయనిధి చెక్కుల పంపిణిలో రాష్ట్రంలోనే 2వ స్థానంలో కావలి నియోజకవర్గం నిలవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటికి టిడిపి నాయకులు, లబ్దిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అద్యక్షులు గుత్తికొండ కిషోర్బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, రాష్ట్రలీగల్సెల్ ఉపాద్యక్షులు పోట్లూరు శ్రీనివాసులు, మాజీ సోమశిల ప్రాజెక్టు ఛైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు, జిల్లా టెలికాం అడ్వైజరి కమిటి సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, కావలి రూరల్ మండల అద్యక్షులు ఆవుల రామకృష్ణ, బోగోలు మండల టిడిపి అద్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, జనసేనపార్టీ పట్టణ అద్యక్షులు పొబ్బ సాయివిఠల్, పట్టణ టిడిపి మహిళా అద్యక్షురాలు అర్షియాబేగం, టిడిపి నాయకులు దేవరకొండ శ్రీనివాసులు,ఉప్పాలశ్రీనివాసులు,షేక్.ఖమర్బాబు,వల్లేరు కిరణ్కుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రౌడీఇజంతో రాజకీయాలు సాగవు



**నెల్లూరు, జూన్ 24, ప్రభాతవార్త-విద్య :** రౌడీఇజంతో రాజకీయాలు కొనసాగవని ,ఇప్పటికైనా మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత జగన్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని జనసేన కోర్ కమిటి సభ్యులు నూనెమల్లిఖార్జున యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక గోమతి నగర్లోని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఐదేళ్ల జగన్ పరిపాలనలో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొవటం జరిగిందన్నారు. ప్రజల ధన, మాన , ప్రాణాలను రక్షణ లేకుండా పోయిందన్నారు. వైకాపా పాలన చూసి విసిగిపోయిన ప్రజలు గత సార్వత్రిక ఎన్నికల్లో జగన్కు 11 స్థానాలు మాత్రమే ఇచ్చి బుద్ధిచెప్పడం జరిగిందన్నారు. అయినా జగన్ మారలేదని, రౌడీ రాజకీయాలను చేయ్యాలనుకుంటే కుదరని వాపోయారు. అవినీతి కేసులు ఎదుర్కొంటున్న జగన్ నీతి, న్యాయం, దర్మం అటూ మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయన్నారు. ఇప్పటికైనా ఆయన బుద్ధి తెచ్చుకోవాలన్నారు. జనసేన పార్టీ జిల్లా ప్రదానకార్యదర్శి గనుకుల కిషోర్, నాయకులు పావుజెన్ని చంద్రశేఖర్రెడ్డి, శ్రీరాం, మురళీ, రుషి, కార్యాలయ ఇన్చార్జ్ జమీర్,నందిని తదితరులు పాల్గొన్నారు.

## సివిక్స్ గెస్ట్ఫ్యాకల్టీ అభ్యర్ధులకై ధరఖాస్తుల స్వీకరణ



**నెల్లూరు, జూన్ 24, ప్రభాతవార్త-విద్య** : తమ జూనియర్ కళాశాలలో సివిక్స(పొలిటికల్ సైన్స్) విభాగంలో గెస్ట్ ఫ్యాకల్టీ నియాకమానికి అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని డికే జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రమణారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ప్రభాత వార్తతో మాట్లాడారు. అభ్యర్థులు పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్లో పిజీ పూర్తి చేసి కనీసం 50శాతం మార్కులు సాధించి ఉండాలన్నారు. ఈనెల 27వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించనున్నామని, 30వ తేదీఉదయం 10 గంటల నుండి తమ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించటం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు తమ కళాశాలలో సంప్రదించాలని ఆయన కోరారు.

## దొరువులపాళెం పంచాయతీ మత్స్యకారులకు వేట విరామ భృతి



**ముత్తుకూరు, జూన్ 24, ప్రభాతవార్త** సర్వేపల్లి టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శృతి రెడ్డిలు జూన్ 10న దొరువులపాళెం పంచాయతీలో పర్యటించి మత్స్యకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. మంగళవారం దొరువులపాలెం పంచాయితీ మత్స్యకారులకు వేట విరామ భృతిని సర్వేపల్లి టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శృతిరెడ్డి దంపతులు పంపిణీ చేసారు. సాగరమాల ప్రాజెక్టు పనుల కారణంగా వేటకు వెళ్లేమార్గం లేక పడుతున్న కష్టాలను సోమిరెడ్డి దృష్టికి తెచ్చిన దొరువులపాళెం, మిట్టపాళెం మత్స్యకారులు వేట విరామ భృతి ఇప్పించేందుకు కృషి చేస్తామని రాజగోపాల్ రెడ్డి, శృతిరెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారుల కష్టాలను ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ద్వారా సాగరమాల పనులు చేస్తున్న ఏఎంఆర్ ప్రాజెక్ట్స్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. వీరి ప్రతిపాదనకు యాజమాన్యం సానుకూలంగా స్పందించి ఒక్కో కుటుంబానికి రూ.3 వేలు నగదు, బియ్యం కట్ట చొప్పున 378 కుటుంబాలకు సాయం చేసారు. మరోవైపు దొరువులపాళెం వద్ద సాగర మాల ప్రాజెక్టు పనులు పూర్తి చేసి వేటకు వెళ్లేందుకు ఆటంకం లేకుండా మార్గం ఏఎంఆర్ కంపెనీ సుగమం చేసారన్నారు. మత్స్యకారులకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా సోమిరెడ్డి అండగా ఉంటారని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేసారు. దొరువులపాళెం, మిట్టపాళెం మత్స్యకారుల సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించి ఒక పరిష్కారం చూపిన ఎమ్మెల్యే సోమిరెడ్డికి, ఏఎంఆర్ కంపెనీకి రాజగోపాల్ రెడ్డి, శృతిరెడ్డి ధన్యవాదములు తెలిపారు. మత్స్యకారులకు విరామ భృతి అందించినందుకు మత్స్యకార కుటుంబాలు సర్వేపల్లి సమన్వయకర్త రాజగోపాల్ రెడ్డి, శృతి రెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్వేపల్లిలో కాకాణి మార్క్ అరాచకాలు

### పంటపాళెంలో శ్యాంరెడ్డిపై హత్యాయత్నం ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నాం



**నెల్లూరు, జూన్ 24, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు అపోలో ఆసుపత్రిలో పంటపాళెం శ్యాంరెడ్డిని సర్వేపల్లి శాసనస భ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి మంగళవారం పరామర్శించారు. శ్యాంరెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో వాకబు చేయడంతో పాటు మెరుగైన వైద్యం అందించాలని సోమిరెడ్డి సూచించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ కాకాణి జైల్లో ఉన్నా సర్వేపల్లిలో వైసీపీ నేతలు చెలరేగిపోతున్నారన్నారు. పంటపాళెంలో ఎదనపర్తి శ్యాంరెడ్డిని మొన్న రాత్రి రాడ్లతో పొడిచారు. ఇంట్లో ఉన్న వ్యక్తిని బయటకు పిలిచి దుర్మార్గానికి పాల్పడ్డారు. ఒక రాడ్ వెన్నుముక వరకు వెళ్లగా, మరొక పోటు లంగ్స్ వరకు వెళ్లింది. పక్కటెముకలు విరిగాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. 22వ తేదీ 9గంటల తర్వాత అటాక్ జరిగింది. వెంటనే అపోలో ఆసుపత్రికి తీసుకెళ్లగా వేకువజాము 2.30గంటల వరకు వైద్యులు శ్రమించి శస్త్ర చికిత్స చేశారు. ఇంకా ఐసీయూలో ప్రాణాపాయ పరిస్థితిలో చికిత్స పొందుతున్నాడు అన్నారు. అధికారంలో లేకపోయినా వైసీపీ నాయకులు దురాగతాలు ఆగడం లేదు. మేం అధికారంలో ఉన్నా మా నాయకులను కత్తులతో పొడుస్తున్నారు. కాకాణి గురించి వైసీపీ జిల్లా నాయకులేమో చాలా గొప్పగా చెప్పుకుంటూ స్టేట్మెంట్ల మీద స్టేట్మెంట్లు ఇచ్చుకుంటున్నారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితి ఇది. వైసీపీ పాలనలో ఐదేళ్లు దుర్మార్గాలకు పాల్పడ్డారు. ఇప్పుడు కూడా అదే విధంగా అరాచకాలు కొనసాగిస్తామంటే కుదరదు అని అన్నారు. శ్యాంరెడ్డిపై హత్యాప్రయత్నం చేయడాన్ని తీవ్రంగా తీసుకుంటాం అన్నారు. అంతిమంగా మేం న్యాయస్థానాలు, దేవుడు, ప్రజలనే నమ్ముతున్నాం అన్నారు.

## రోడ్డు ప్రమాదం -ఒకరు మృతి



**వలేటివారిపాలెం జూన్ 24, ప్రభాతవార్త** మండలంలోని పోకూరు వద్దజాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందారు.మొగిలిచర్ల గ్రామానికి చెందిన స్వర్ణ చిన్నయ్య (44) పొగాకు చెక్కులలోడు ట్రాక్టర్,ఓ కారు జాతీయ రహదారిపై వెళ్తుండగా ప్రమాదం నెలకొంది. ఈ ప్రమాదంలో చిన్నయ్య సా ్పటేలో మృతిచెందారు. వలేటివారిపాలెంల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.

## చిన్నారిపై దాడి అమానుషం : ఎమ్మెల్యే



**నెల్లూరు,జూన్ 24, ప్రభాతవార్త - వైద్యం** నెల్లూరు అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇందుకూ రుపేట మండలం కుడితిపాళెం ఎస్టీ కాలనీకి చెందిన చిన్నారి చెంచమ్మను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. సెల్ ఫోన్ విషయంలో గరిటె కాల్చి ముఖం, కాళ్లు, చేతులపై వాతలు పెట్టడం దుర్మార్గమని సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు, చెంచమ్మకు రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. చెంచమ్మపై అమానుషానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఖాళీ స్థలాలకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు




**నెల్లూరు కార్పొరేషన్,జూన్ 24 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక 18 వ డివిజన్ హరనాధపురం ప్రాంతంలోని ఖాళీ స్థలాలకు హెచ్చరిక బోర్డులను మంగళవారం ఏర్పాటు చేశారు. సంబంధిత ఖాళీ స్థలాలకు సంబంధించిన పన్నులను విధించుకునేందుకు సరైన అధికారిక పత్రాలతో సంబంధిత వార్డు సచివాలయాన్ని సంప్రదించాలని యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి సమద్, ఆర్.ఐ రవి, సచివాలయ వార్డు అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వార్తకు స్పందన

## జెండాదిబ్బలో చెత్త తొలగింపు



**సంగం జూన్ 24 ప్రభాతవార్త** సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో ని మొదట్లో అత్యంత దయనీయంగా చెత్తను వేసి ఉండడాన్ని ప్రభాతవార్తలో" పారిశుద్యం లోపిస్తున్న పల్లెసీమలు "అన్న వార్త ప్రచురించడం జరిగింది. ఈవిషయమై స్పందించిన ఎంపిడిఓ షాలేట్, విఒపిఆర్డి ప్రసాద్ , గ్రామ సర్పంచ్ పద్మమ్మ ,సెక్రటరీకి వెంటనే చెత్త తొలింగాలని సూచించగా వెంటనే స్పందించిన వారు జెసిబి ఏర్పాటు చేసి చెత్తను తొలగించారు.

## రక్తదాతల దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక పోటీలను జయప్రదం చేయండి



**కావలిరూరల్, జూన్24 ప్రభాతవార్త** ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా కావలి రెడ్క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక పోటీలను జయప్రదం చేయాలని కావలి ఆర్డిఓ, కావలి రెడ్క్రాస్ అద్యక్షులు సన్నివంశీకృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సాంస్కృతిక పోటీల కరపత్రాలను మంగళవారం ఆర్డిఓ సన్ని వంశీకృష్ణ ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులలో స్వచ్ఛంద రక్తదానంపై అవగాహన పెంచేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో కావలి పట్టణం, పరిసర ప్రాంతాలలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల నుండి ప్రాతినిథ్యం ఉండేలా శ్రద్ధ వహించాలని తెలిపారు. పాల్గొన్న ప్రతి విద్యార్ధికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతందన్నారు. కావలి రెడ్క్రాస్ ఛైర్మన్ డి.రవిప్రకాష్ మాట్లాడారు. ఈ సాంస్కృతిక పోటీలలో లలితసంగీతం, బృందగానం, నృత్యం, గ్రూప్డ్యాన్స్, చిత్రలేఖనం (పోస్టర్ డిజైన్), లఘునాటిక (స్కిట్)లలో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రక్తదానం ప్రాముఖ్యత అనే అంశంపైనే ప్రదర్శనలు ఉండాలన్నారు. డిప్యూటి డీఈఓ ఎం.హరిప్రసాద్, జిల్లా రెడ్క్రాస్ పాలక మండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి, కావలిశాఖ కోశాధికారి ఆరికట్ల మధుసూధన్రావు, పాలకమండలి సభ్యులు డాక్టర్ పాములూరు శ్రీధర్, గొట్టిపాటి మనోరమ, ఒరుగంటి వెంకటేశ్వర్లు, డాక్టర్ టి.రమ్య, కార్యదర్శి బియస్ ప్రసాద్, జెవివి కావలి పట్టణ ప్రధానకార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం: దువ్వూరు మధుసూదన్రెడ్డి



**ఇందుకూరుపేట, జూన్ 24, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని నిడుముసలి గ్రామంలో వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్ నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా వాసన్ ఐ కేర్ వైద్యులు రమేష్ మాట్లాడుతూ పేదలకు ఎల్లప్పుడూ వాసన్ ఐ కేర్ అండగా ఉంటుందని సుమారు వంద మందికి పైగా గ్రామస్తులు సద్వినియోగం చేసుకున్నారన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన గ్రామ నాయకులు దువ్వూరు మధుసూదన్రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రైతులకు ఎరువుల వాడకం పై అవగాహన



**మనుబోలు జూన్ 24 ప్రభాతవార్త** మనుబోలు మండలంలోని చెర్లోపల్లి , జట్లకొండూరు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా వరి పంటలలో ఎరువులు వాటి వాడకం గురించి రైతులకు మండల వ్యవసాయాధికారి వెంకటకృష్ణయ్య తెలియజేశారు. అలాగే పచ్చిరొట్ట ఎరువులు అయినా జీలగా పిల్లి పెసర ,జనుము విత్తనాలను ప్రభుత్వం 50 శాతం సబ్సిడితో ఇవ్వడం జరుగుతుందని రైతులందరికి తెలియజేయడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు వెందోటి బాస్కర్రెడ్డి, ఇర్షాద్ అహ్మద్, శిరష, గ్రామ రైతులు పాల్గోన్నారు.

## ఉదయగిరి రంగనాయకుల గుడిని కాపాడండి



**ఉదయగిరి, జూన్ 24, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరిలోని రంగనాయకుల గుడిని కాపాడాలని ప్రజలు కోరుతూ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయల నాటి చరిత్ర కలిగిన రంగనాయకుల గుడి అసాంఘిక కార్యకలాపాల నుండి కాపాడాలని పట్టణ ఆలయాల ఉత్సవాల కమిటీ సభ్యులు పురావస్తు శాఖ అధికారులకు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆలయాన్ని పురావస్తు శాఖ నుండి దేవాదాయ శాఖకు అనుమతిస్తే దేవుని కైంకర్యాలు చేపట్టేందుకు చర్యలు చేపడతామన్నారు. స్పందించిన అధికారులు ఉన్నతాధికారులకు వారి విన్నపాన్ని నివేదిక రూపంలో అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్కాలజీ సూపరింటెండెంట్ ఇన్స్పెక్టర్ డాక్టర్ డీఎన్ బోయి, ఎం.సాంబశివకుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆర్కాలజీ అమరావతి స్కూల్ ఏ.ప్రవీణ్ కుమార్,ఆర్గాలజీ అసిస్టెంట్ ఇంజనీర్ యశ్వంత్రెడ్డి, ఒంగోలు పురావస్తు శాఖ అధికారి పురావస్తు శాఖ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసర్వేయర్ల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి



**కావలిరూరల్, జూన్24 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ గ్రామ సర్వేయర్ల సంఘం రాష్ట్రకార్యవర్గం నిర్దేసించిన సూచనల ప్రకారం మంగళవారం గ్రామ సర్వేయర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైనటువంటి జనరల్ ట్రాన్స్ఫర్లలో సొంతమండలం నిబంధన, రేషనలైజేషన్ ప్రక్రియలో మిగులు సిబ్బంది భవిష్యత్తు ప్రశ్నార్థకం, రీసర్వేలో టెక్నికల్ వర్క్ చేస్తున్నందున టెక్నికల్ పే స్కేల్ ఇంటర్ డిస్ట్రిక్ ట్రాన్స్ఫర్, టిఎ, డిఎ బిల్స్ క్లియరెన్స్ వంటి సమస్యల మీద గత శనివారం నుండి పెన్డౌన్ ద్వారా శాంతియుత నిరసన తెలియచేస్తున్న విషయం తెలపడం జరిగింది. అదే విధంగా నేటి నుండి రాష్ట్రం నుండి అన్ని జిల్లాలో ఉన్న గ్రామసర్వేయర్లందరూ క్యాజువల్ లీవ్ పెట్టుకుని నేటి నుండి రిలే నిరాహారదీక్షకు విజయవాడలో హాజరవుతున్నారని తెలుపుతూ రెప్రంజటేషన్ను ఆంధ్రప్రదేశ్ గ్రామ సర్వేయర్ల సంఘం నెల్లూరుజిల్లా అద్యక్షులు బి.లక్ష్మానంద, కావలి ఆర్డిఓ సన్ని వంశీకృష్ణకు, కావలి డిఐఓఎస్ ఆర్.శ్రీనివాసులుకు వినతిపత్రాన్ని అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ సర్వేయర్ల సంఘం నుండి మండల ప్రతినిధులు ఎ.వివేక్, శ్రీహరి, అశోక్కుమార్, కావలి, జలదంకి, బోగోలు మండలాల సర్వేయర్లు పాల్గొన్నారు.

## కుట్టుమిషన్ల శిక్షణా కేంద్రాన్ని పరిశీలించిన ఎంపిడిఒ



**బుచ్చి జూన్ 24 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని డిఎల్ఎన్ఆర్ హైస్కూల్లో జరుగుతున్న కుట్టుమిషన్ల శిక్ష ణా కేంద్రాని ఎంపిడిఒ ఎం.నారాయణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందు తున్న వారిని శిక్షణ ఇస్తున్న విధానం గురించి అ డిగి తెలుసుకున్నారు. మాట్లాడుతు శిక్షణలో నైపుణ్యతలను బాగా తెలుసుకోవాలని, శిక్షణ అయిపోయిన తరువాత ఉపాధీ సమయంలో అవి ఎంతో ఉపయోగపడుతాయని ఆయన వారికి సూ చించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న వారికి ఆయన పలు సూచనలు చేశా రు. ఈకార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## నడు పలు ప్రాంతాల్లో విద్యుత్కు అంతరాయం

**నెల్లూరు, జూన్ 24, ప్రభాతవార్త - వైద్యం** 33/11 కేవీ తెలుగుగంగ సబ్ స్టేషన్ పరిధిలో రోడ్డు వెడల్పు పనుల కారణంగా హౌసింగ్ బోర్డు కాలనీ, జెడ్పీ కాలనీ, సంజయ్ గాంధీ నగర్, ఇందిరాగాంధీ నగర్, పొదలకూరు రోడ్డు పరిసర ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలియజేస్తున్నానని ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్ తెలియజేశారు.

## మినగల్లులో వికసిత్ భారత్ 2047



**బుచ్చి జూన్ 24 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం రూరల్లోని మినగల్లు గ్రామంలో రూరల్ అద్యక్షులు మనోహర్రెడ్డి నేతృత్వంలో వికసిత్ భారత్ 2047 ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఇంటింటికి తిరిగి భారత ప్రధాని నరేంద్రమోడీ 11 సంవత్సరాల సుపరిపాలనను గూర్చి ప్రజలకు వివరింగా తెలియజే యడం జరిగింది. ఈకార్యక్రమంలో బిజెపినాయకులు గండి రఘురామయ్య, గంజాం పెంచలప్రసాద్, సతీ ష్, శేఖరయ్య, మచ్చా కోటేశ్వరరావు, బోర్రు రామచంద్రయ్య, నెల్లూరు సుబ్రహ్మణ్యం, సయ్యద్.చాను గండి సుబ్రమణ్యం, నీలంవెంకటేశ్వర్లు,జిల్లెల సంజీవయ్య, సయ్యద్ మౌలాలి, సయ్యద్ నాగూర్,పఠాన్ ఖాదర్బాషా, స్దానిక నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## అభివృద్ధి చేయాలంటే ఎమ్మెల్యేకే సాధ్యం



**కొడవలూరు, జూన్ 24, ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండ సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవతో నీటి సమస్యకు పరిష్కారం జరిగిందని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని రెడ్డిపాలెం, మానేగుంటపాడులో ప్రజలకు నీటి సమస్య పరిష్కారం అయ్యింది.

ఈ పంచాయతీల్లో త్రాగు నీరు సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆమె .ఆయా గ్రామాల్లో కొత్త మోటార్లు ఏర్పాటు చేయించి నీటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. దాంతో అధి కారులు గ్రామానికి వెళ్లి బోర్లకు మరమ్మతులు చేయించి కొత్త మోటార్లు ఏర్పాటు చేయించారు. సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.